జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్గొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 02 సెప్టెంబర్ 2026 పేజీలు:18





## మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సామెల్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి నియోజకవర్గంలోని నూతనకల్, మద్దిరాల మండలాలకు చెందిన సీలింగ్ భూముల రైతులకు భూమి పట్టాలు పంపిణీ చేయడంపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు 2లో

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా
# కాంగ్రెస్ ప్రజా పాలన

## - దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




### - దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో 10 పడకలకు డయాలసిస్ కేంద్రం విస్తరణ

### - స్థానికంగానే 'సదరం' క్యాంపు, నూతన అంబులెన్స్ ప్రారంభం

### - త్వరలోనే దేవరకొండలో వాహనాల రిజిస్ట్రేషన్ సేవలు, ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాలు

**దేవరకొండ, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి) :**

ప్రభుత్వ సేవను ప్రజల వద్దకు చేర్చడమే కాంగ్రెస్ ప్రజా పాలన ముఖ్య ధ్యేయమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.గతంలో ఆసుపత్రిలో 5 పడకల సామర్థ్యంతో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించి, ఆధునిక వైద్య పరికరాలు, మౌలిక వసతులతో ప్రజా సేవకు అంకితం చేశారు.అదేవిధంగా అత్యవసర సేవల కోసం నూతన అంబులెన్స్‌ను, దివ్యాంగుల సౌకర్యార్థం సదరం క్యాంపును ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు డయాలసిస్ కోసం నల్గొండ లేదా హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ఈ పడకల సంఖ్యను పెంచినట్లు తెలిపారు.

మిగతా 2 లో



# ముక్తాపూర్‌లో ఉచిత వైద్య భరోసా!

## - 200 మందికి ఉచిత పరీక్షలు.. మందుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలోని ముక్తాపూర్‌లోని మొదటి, రెండో వార్డుల్లో హైదరాబాద్‌కు చెందిన నిమి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్లు శ్రీరాం మంజుల లింగస్వామి, కొండమడుగు ఎల్లస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.

మిగతా 2 లో

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా పాలన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తూ, ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తోందని స్పష్టం చేశారు. దివ్యాంగులు సర్టిఫికెట్ల కోసం ఇకపై ఇబ్బందులు పడకుండా దేవరకొండలోనే సదరం సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.త్వరలో మరిన్ని సేవలు నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం త్వరలోనే






దేవరకొండలోనే వాహనాల రిజిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే కొత్తగా ఏర్పడిన మండలాల్లో పాలనను సులభతరం చేసేందుకు ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్‌తో పాటు డి ఎం హెచ్ ఓ, ఆర్డీవో, ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు తెలిపిన - ఎమ్మెల్యే సామెల్

మొదటిపేజీ తరువాయి



గత శనివారం నూతనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన రైతులకు భూమి పట్టాలను పంపిణీ చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సీలింగ్ భూముల సమస్యకు పరిష్కారం లభించడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో మంత్రి చాంబర్‌లో ఎమ్మెల్యే సామెల్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ రైతుల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.నూతనకల్, మద్దిరాల మండలాల్లో సీలింగ్ భూములపై ఆధారపడి జీవిస్తున్న అర్హులైన రైతులకు భూ హక్కులు కల్పించడం ద్వారా వారికి భరోసా కల్పించారని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

# ముక్తాపూర్‌లో ఉచిత వైద్య భరోసా!

మొదటిపేజీ తరువాయి

పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా వార్డుల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలతో పాటు సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం.. నేడు బీఆర్ఎస్ ధర్నా

## - బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి: తాటికొండ సీతయ్య

**తుంగతుర్తి, సెప్టెంబర్ 1,(ప్రజా జ్యోతి):**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ సెప్టెంబర్ 2న తుంగతుర్తిలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి నిరసన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తుంగతుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సీతయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బీమా వంటి పథకాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరితో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలు, రైతులు ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 2న తుంగతుర్తిలో జరిగే నిరసన ధర్నాకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, శ్రీమతి గుజ్జ దీపిక యుగంధర్ రావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీతయ్య కోరారు. ఈ సమావేశంలో నాయకులు గుండగాని రాములు గౌడ్, సర్పంచులు మేడదుల రమేష్, మాతంగి వెంకటమ్మ, కరుణాకర్, గుడిపాటి వీరయ్య, గోపగాని రమేష్, మల్లెపాక రాములు, మాజీ సర్పంచ్ విరోజీ నాయక్, పూర్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లిలో బీజేపీ నాయకుల అరెస్ట్‌పై ఆ పార్టీ నేతల ఆగ్రహం

**కేతేపల్లి: సెప్టెంబర్ 1ప్రజా జ్యోతి**

బీజేపీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయించిందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయకుండా బీజేపీ నాయకులను మాత్రమే అరెస్ట్ చేయడం పోలీసుల వైఖరిని ప్రశ్నించారు. కాంగ్రెస్ గూండాయిజాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పిట్టల వెంకట్, అయితగోని అనిత, తాడోజు నరసింహాచారి, ఇరగదిండ్ల పద్మ అన్నారు.




## బీజేపీ రాష్ట్ర కార్యాలయం, జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడులను ఖండిస్తున్నాం

**శాలిగౌరారం సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి**




నాంపల్లి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ అన్నారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని నిరసిస్తూ



నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన అనంతరం, కాంగ్రెస్ నాయకులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేసి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ఆయన తల్లిపై దాడికి పాల్పడటం అమానుషమని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి నిదర్శనమన్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ప్రతిపక్ష నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. దాడులకు పాల్పడిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ ఘటనలను గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బోడ రాజు, అయితగోని గణేష్, రెబ్బ ఉమేష్, చిప్పలపల్లి అంజయ్య, గంట యాదగిరి, ఆకుల రవి తదితరులు పాల్గొని బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నల్లగొండ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై జరిగిన దాడులను ఖండించారు.

# దేవరకొండ పట్టణంలో నిరుపేద విద్యార్థికి యూపీఎస్సీ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్

**దేవరకొండ, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్ గారు విద్యార్థుల ఉన్నత చదువులకు తమ వంతు అండగా నిలుస్తూ మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన



మహమ్మద్ అతిక్ కుమారుడు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విషయం తెలుసుకున్న వడ్త్య రమేష్ అతనికి అవసరమైన ఖరీదైన పాఠ్య పుస్తకాలను అందించారు. దేవర కొండలోని వడ్త్య రమేష్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థికి పుస్తకాలను అందజేసి, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని, నియోజక వర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే తమ సంకల్పమని ఈ సందర్భంగా ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు పలువురు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ పంపిణీ చేయాలి బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్


**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ అందించాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి కృష్ణ మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు దుస్తులు అందించాల్సి ఉండగా, ఇంతకాలం ఆలస్యం చేయడం బాధాకరమన్నారు .ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే ఎక్కువగా చదువుకుంటున్నారని, వారికి అవసరమైన వస్తువులను సకాలంలో అందించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. యూనిఫామ్స్ పంపిణీ చేయకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి, విద్యార్థులందరికీ వెంటనే యూనిఫామ్స్ పంపిణీ చేయాలని, వారి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.

# ప్రభుత్వం సూచించిన ఏడురకాల వరి వంగడాలకే బోనస్

**పాలకీడు, సెప్టెంబర్1(ప్రజా జ్యోతి):1 :**



వానాకాలం సీజన్లో ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి వంగడాలను సాగు చేసి రైతులకు 500 రూపాయలు బోనస్ పొందాలని మండల వ్యవసాయ అధికారి బి కళ్యాణ్ చక్రవర్తి మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. బిపిటి 5204, కె ఎన్ ఎమ్ 1638, తెలంగాణ సోనా, హెచ్ ఎమ్ టి సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూ జి ఎల్ 44, కె ఎన్ ఎమ్ 7715 వరి వంగడాలు సాగు చేస్తేనే క్వింటాలుకు రూ.500 రైతులు బోనస్ పొందగ లరని చెప్పారు. ఈ 7 రకాలు సాగు చేసిన రైతులు టీ అగ్రిఫీల్ పోర్టల్లో సెప్టెంబర్ 10లోగా నమోదు చేసుకోవాలని కోరారు. డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతు లు పట్టాదారు పాసుబుక్, విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లు తీసుకొని డీలర్ వద్దనే సాగు వివరాలను వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. సొంత విత్తనాలు, ఇతర రైతులు వద్ద విత్తనాలు కొని సాగు చేసుకున్న రైతులు స్వీయ ధృవీకరణ పత్రం సమ ర్పించి ఏ ఈ ఓ ల వద్ద నమోదు చేసుకో వాలన్నారు. నిర్ణీత గడువులో నమోదు చేసు కుని ధాన్యంపై క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ పొందాలన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల వైఫల్యాలు.. కాంగ్రెస్ వెయ్యి రోజుల ప్రజాపాలన కు సాక్ష్యాలు

## - బీఆర్ఎస్ అబద్ధాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు: రేగటి రవి గౌడ్

**తుంగతుర్తి, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి):**

పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే వెయ్యి రోజుల ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పాలన నయమనీ కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ...బీఆర్ఎస్ పదేళ్ల వైఫల్యాలే కాంగ్రెస్ వెయ్యి రోజుల ప్రజాపాలనకు సాక్ష్యాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అధికారం ఒకే వ్యక్తి, ఒక కుటుంబం చేతుల్లో కేంద్రీకృతమై ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడ్డాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన ను ప్రజల చెంతకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానిదని అన్నారు. వెయ్యి రోజుల ప్రజా పాలనపై రాష్ట్రంలోని ఏ ఇంటికి వెళ్లినా, ఏ ఆడ బిడ్డను, ఏ రైతును అడిగినా చెబుతారని అన్నారు. వెయ్యి రోజుల ప్రభుత్వం ఏం చేసిందంటూ బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. వాళ్లకు కళ్లుండి కనబడడంలేదా? చెవులుండి వినబడడంలేదా?" అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. వెయ్యి రోజుల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాభిమానం పొందారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పదేళ్ల పాలనలో సామాన్య ప్రజల గొంతుక కు విలువ లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజాధరణ పొందిందని అన్నారు. బీఆర్ఎస్ తన 10 ఏళ్ల వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికే, ప్రభుత్వంపై బురద జల్లేందుకు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్య ప్రచారాలు మాని రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి సహకరించాలని హితువు పలికారు.



# సెప్టెంబర్ 1 - సీపీఎస్ విద్రోహ దినం తెలంగాణ ఉద్యోగ జె ఏ సీ

**అనంతగిరి (ప్రజాజ్యోతి) న్యూస్ సెప్టెంబర్ 01**

2026 సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1ను సీపీఎస్ విద్రోహ దినంగా పాటించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నిర్ణయించింది. ఇందులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందని, వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కమలాకర్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు,కోదాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి పోలంపల్లి వెంకటనగేష్,డివిజన్ ఉపాధ్యక్షుడు విక్రమ్,మీరా,మాధవీ,లక్ష్మారెడ్డి నరేష్,శ్రీనివాస్,నరేష్, తదితర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



# మల్లయ్య యాదవ్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య

**మునగాల సెప్టెంబర్01 (ప్రజాజ్యోతి):**

కోదాడ అభివృధి ప్రదాత ఉత్తమ్ పద్మావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని మండల పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కోదాడ లో జరిగిన కనకమ్మ డబ్బా కొట్టు వ్యవహారంలో మల్లయ్య వ్యవహరించిన తీరును ఆయన వ్యతిరేకించారు. కోదాడ మరియు హుజూర్నగర్ అభివృద్ధి ప్రదాతలు ఉత్తంకుమార్ రెడ్డి దంపతులను విమర్శించే స్థాయి మల్లయ్య యాదవ్ కు లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అభివృద్ధి చూసి ఓర్వలేక డబ్బా కొట్టు వ్యవహారాన్ని అడ్డుపెట్టుకొని చిల్లర రాజకీయాలు చేస్తున్నటువంటి మల్లయ్య యాదవ్ కు గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారని, మరల ఇలాంటి విమర్శలకు పాల్పడితే కోదాడ నియోజకవర్గంలో ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, బత్తిని లక్ష్మీనారాయణ మరియు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండ శీను, భాష, నాగయ్య, వెంకన్న, చిన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రశ్నిస్తే దాడులా..?

## ఇది హేయమైన చర్య: కత్తుల నరేష్

### - బీజేపీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లపై దాడులను సహించేది లేదు

### - ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలి.. దాడులు కాదు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**



ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని బీజేపీ పార్టీ సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంపై, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని మంగళవారం ఆయన తీవ్రంగా ఖండించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, 22-ఎ భూముల వ్యవహారంలో చోటుచేసుకున్న అక్రమాలపై బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుండటంతో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకులు విధ్వంసకర రాజకీయాలకు తెరలేపుతున్నారని నరేష్ ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం, దాడులతో గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.రాష్ట్రంలో ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. బీజేపీ కార్యాలయాలు, నాయకుల ఇళ్లపైకి వచ్చి దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులను కత్తుల నరేష్ హెచ్చరించారు.బీజేపీకి ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు దిగుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలు, ప్రశ్నలు సహజమని, వాటికి రాజకీయంగా సమాధానం చెప్పాలే తప్ప భౌతిక దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. వెంటనే దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నరేష్ డిమాండ్ చేశారు.

# క్లీన్ ఎనర్జీతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

## - విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**



వాతావరణ మార్పులను ఎదుర్కొని పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిర అభివృద్ధిని సాధించేందుకు క్లీన్ ఎనర్జీ సాంకేతికతలు కీలకమని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు నిర్వహించనున్న మూడు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రత్తయ్య మాట్లాడుతూ, ఏఐసిటిఈ-వాణి పథకం కింద మాతృభాషల్లో సాంకేతిక విద్య, పరిశోధనలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పర్యావరణ సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలని పిలుపునిచ్చారు.సదస్సులో క్లీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, క్లైమేట్ ఛేంజ్, సుస్థిర అభివృద్ధి వంటి అంశాలపై ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు చర్చించనున్నారు. కార్యక్రమంలో డాక్టర్ పూనం మాలకొండయ్య, ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1,000 రోజుల వైఫల్య పాలనపై సమరభేరి

## - బీఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైం దని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి విమర్శించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాలతో సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమరభేరి కార్యక్రమాలు నిర్వహించనున్న ట్లు తెలిపారు.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 1,000 రోజులు గడిచినా హామీలను పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు.ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ శ్రేణులు పోరుబాట పట్టి,ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించా లని పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్,మాజీ సింగిల్‌విండో చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆరోగ్య సేవల్లో ఆశాల పాత్ర కీలకం

## - డిఎంహెచ్ఓ వెంకటరమణ



**గరిడేపల్లి,సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):**

ఆరోగ్య సేవల్లో ఆశాల పాత్ర కీలకమని డిఎంహెచ్ఓ వెంకటరమణ పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా,నరేష్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఆశకార్యకర్త ల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా కార్యకర్తల పాత్ర కీలకమని అన్నారు.ప్రతి ఆశా కార్యకర్త తమ పరిధిలోని కుటుంబాలను క్రమం తప్పకుండా సందర్శించి, గర్భిణీలు,బాలింతలు,చిన్నారు లు,వృద్ధులు,దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డీఎంహెచ్ఓ ఆదేశించారు.గర్భిణీల ముందస్తు నమోదు,సంస్థాగత ప్రసవాలు, పూర్తి టీకాకరణ,కుటుంబ నియంత్రణ,ఎన్సీడీ స్క్రీనింగ్, టీబీ గుర్తింపు,మాతా- శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ ఆరోగ్య సేవల పరిధిలోకి తీసుకురావాలని,గ్రామస్థాయి లో ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి అవసర మైన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు తమ కార్యకలాపాలు,రిజిస్టర్లు, రికార్డులు,నివేదికలను ఎప్పటి కప్పుడు నవీకరించాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గరిడేపల్లి మండలాన్ని ఆరోగ్య సేవల అమలులో ముందంజలో నిలపాలని డీఎంహెచ్ఓ కోరారు.ఈ సమావేశంలో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నరేష్,ఆశా డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ ఉపేందర్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్‌రాజు,హెల్త్ సూపర్‌వైజర్ రంగమ్మ,ఎంఎల్ హెచ్‌పీలు,హెల్త్ అసిస్టెంట్లు, ఇతర వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ పోరుబాట

## - హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## - సెప్టెంబర్ 2న కోదాడలో నియోజకవర్గ స్థాయి ధర్నా

## - పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలి:

## - భూపాల్‌రెడ్డి

**అనంతగిరి (ప్రజా జ్యోతి) న్యూస్ సెప్టెంబర్ 1 2026**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న కోదాడలో నియోజకవర్గ స్థాయి ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షుడు నల్లా భూపాల్‌రెడ్డి తెలిపారు. అనంతగిరి మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హామీల అమలుకు ఒత్తిడి తెచ్చేందుకు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ అఫ్జల్, సీనియర్ నాయకులు పందిరి వీరయ్య, శాంతినగర్ గ్రామశాఖ అధ్యక్షుడు అక్బర్, కొత్తపల్లి ఏసు, పల్లపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు...



# భూ రీసర్వేలో పారదర్శకత, ఖచ్చితత్వం పాటించాలి

## - యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

## అబ్దుల్ నగర్‌లో రీసర్వే పనులను పరిశీలించిన

## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**



మున్సిపాలిటీలోని ముక్తాపూర్ పరిధి లోని అబ్దుల్ నగర్ లో కొనసాగు తున్న భూ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళ వారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే ప్రక్రియ ఎలా కొనసాగు తోందో, భూ సరిహద్దులను ఏ విధంగా నిర్ధారిస్తున్నారో, సర్వే పనుల్లో అనుసరిస్తున్న విధానాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల సరిహద్దుల నిర్ధారణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత ఖచ్చితత్వంతో సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలకు అనుగుణంగా రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి నిర్ణీత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.భూ యజమానులకు రీసర్వే ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. సర్వే సమయంలో రైతులు, భూ యజమానులకు అవసరమైన సమాచారం అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో భూ సరిహద్దులు, రికార్డులు లేదా ఇతర అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు.రీసర్వే పనులు పారదర్శకంగా, సమర్థవంతంగా సాగితే భూ హక్కుల స్పష్టతకు తోడ్పడటంతో పాటు భవిష్యత్తులో భూ వివాదాల పరిష్కారానికి కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి సర్వే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి సుజాత, మండల సర్వేయర్లు, మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

## - మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :**



ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొంది, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగను భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి, భక్తి మార్గంలో పయనించాలని సూచించారు. బోనాల పండుగ సందర్భంగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి వి ఎన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కేతవత్ రుప్లా నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసీరామ్, వడత్య బాలు, కేతవత్ హరిలాల్, అంబటి లోకేష్, బొడ్డుపల్లి వెంకటయ్య, విజయ్, ఇస్తారి, అంజి, జేపాల్, నాగార్జున, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దాడులను కండిస్తూ బీజేపీ నాయకుల నిరసన

**చింతపల్లి సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై దాడిని కండిస్తూ మంగళవారం చింతపల్లి ప్రధాన రహదారిపై బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.వివరాలోకి వెళ్తే హైదరాబాద్ లోని నాంపల్లి బీజేపీ కార్యాలయం దగ్గర సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకున్న విషయం తెలిసిందే.అదే తరహాలో నల్గొండ జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంపై, పార్టీ జిల్లా అధ్యక్షుడి ఇంటిపై దాడి చేయడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.ఈ దాడులను కండిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు.పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులపై దాడులు చేయడం సిగ్గుసేటని హెద్దేవా చేశారు.ఈ ఘటన ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు.ప్రజల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న 22ొూ ను రద్దు చేయాలని బీజేపీ ధర్నా చేయడం,ఫీజు రియంబర్స్మెంట్ కోసం బీజేపీ చేపట్టిన ఆందోళనాలు కాంగ్రెస్ నాయకులకు నిద్ర పట్టకుండా చేసిందన్నారు.ప్రజల తరపున నిలబడిన పోరాడిన బీజేపీ నాయకులపై కాంగ్రెస్ గుండాలు చేసిన దారులను పిరికిపందా చర్యలు నిదర్శనం అన్నారు.కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయలు అక్రమాస్తులు కూడా పెట్టుకోవడం కోసమే ఈ దాడులకు పాల్పడుతున్నట్లు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కిషన్ మోర్చా రాష్ట కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కుకూడపు రామకృష్ణ,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,బీజేపీ మైనార్టీ కార్యదర్శి జహింగిర్,మండల ఉపాధ్యక్షులు కోడిదాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వేనోళ్ల పొగిడేలా...

# వెయ్యిరోజుల కాంగ్రెస్ పాలన...!

## - అభివృద్ధి,సంక్షేమం లక్ష్యంగా దూసుకుపోతున్న ప్రభుత్వం

## - సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా కార్యకర్తలు కృషి చేయాలి

## - వెయ్యి రోజుల విజయోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం దూసుకుపోతుందని, ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల్లోనే వేనోళ్ల పొగిడేలా కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్)లో మంగళవారం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం 1000రోజుల ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లపాటు అధికారం చలాయించిన గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను సరిచేస్తూ, ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూనే రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తూ ఆదర్శంగా ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తితో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి, అధికార దాహంతో పార్టీ మారిన వారు నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కుటిలయత్నానికి తెరలేపుతుందన్నారు. దీనిని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు ఉండేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో తిరిగి కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఇందిరమ్మ,రాజీవ్ కల సాకారం చేసి, రాహుల్ ను గద్దెనెక్కించేందుకు సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్ర కుమార్,మోయిజ్, మండల పార్టీల అధ్యక్షులు గుండు నరేందర్ గౌడ్, కొర్ర నాగు నాయక్, రేగట్టే రవీందర్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




---

## తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి

# జిల్లా మహిళా అధ్యక్షురాలుగా అంతటి భాగ్యలక్ష్మి గౌడ్ నియామకం

**భువనగిరి సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి)**



తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలుగా అంతటి భాగ్యలక్ష్మి గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు రామచంద్ర రావు చేతుల మీదుగా అంతటి భాగ్యలక్ష్మి గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. నియామక పత్రం అందుకున్న అనంతరం అంతటి భాగ్యలక్ష్మి గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మహిళా జాతి అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే గౌడ యువతులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, సామాజికంగా మరియు రాజకీయ,ఆర్థికంగా గౌడ మహిళ సమాజం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని భాగ్యలక్ష్మి గౌడ్ తెలిపారు. తనకు మహిళా జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు గట్టు రామచంద్ర రావు గారికి మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నర్సింగ్ యమున గౌడ్,యువజన అధ్యక్షుడు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్, మహబూబా బాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్,రాష్ట్ర మరియు జిల్లా గౌడ సంఘం పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాజ్యోతి

బుధవారం 02 సెప్టెంబర్ 2026

# దేవరకొండలో ఘనంగా 'స్మార్ట్ రేషన్ కార్డుల' పంపిణీ లబ్ధిదారులకు అందజేసిన

## - ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :**

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలన విజయవంతంగా వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, దేవరకొండ నియోజకవర్గంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవరకొండ పట్టణం









లోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ పంపిణీ మహోత్సవంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కొత్త రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూసినా నాటి పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. కానీ నేడు మన రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలను నేరుగా అందిస్తోంది."కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ , జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్ రెవెన్యు , స్థానిక ఆర్డీవో, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి పాల్గొన్నారు.అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహా, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు, అన్ని మండలాల తహసీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు, ప్రజాప్రతినిధులు, రేషన్ డీలర్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఆర్పిఎస్ జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

**గరిడేపల్లి,సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి) :**

ఈనెల 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎంఆర్పిఎస్, ఎంఎస్పీ మండలాల జాతీయ సదస్సును విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వ ర్లు పిలుపునిచ్చారు.మంగళవారం గరిడేపల్లిలో గరిడేపల్లి, హుజూర్‌నగర్,నేరేడుచర్ల,పాల కీడు మండలాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం,ఎందరో అమర వీరుల త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధించామని తెలిపారు.వర్గీకరణ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే విద్య, రాజకీయ,ఆర్థిక రంగాల్లో సమాజాన్ని చైతన్యపరిచి ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఇందులో భాగంగా నే వరంగల్‌లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.అన్ని మండలాల ఎంఆర్పిఎస్, ఎంఎస్పీ అధ్యక్షులు,అధికార ప్రతినిధులు,కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా జిల్లా మాజీ కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ,ఎంఎస్పి జిల్లా మాజీ కార్యదర్శి ఎడవెల్లి చంద్రయ్య మాదిగ,గరిడేపల్లి మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాదిగ,నేరేడుచర్ల మండల అధ్యక్షుడు ఎడవెల్లి అరుణ్ మాదిగ,హుజూర్నగర్ మండల అధ్యక్షుడు మెరిగ మట్టపల్లి మాదిగ,ఎమ్మెస్పీ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు మచ్చ శ్రీను,పలువురు జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 1000 రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

## - రేపు దేవరకొండలో భారీ ర్యాలీ బస్‌స్టాండ్ వద్ద మహాధర్నా

## - కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, సెప్టెంబర్ 01, ప్రజా జ్యోతి) :**



కాంగ్రెస్ ప్రభుత్వం తన 1000 రోజుల పాలనలో ప్రజలకు చేసిన అన్యాయాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు బుధవారం దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ, మహాధర్నా నిర్వహించనున్నట్లు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో మహాధర్నా నిర్వహించనున్న స్థలాన్ని రమావత్ రవీంద్ర కుమార్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేపు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై, స్థానిక బస్‌స్టాండ్ వద్ద మహాధర్నాగా మారుతుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.ఈ నిరసన కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గంలోని మాజీ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యా నాయక్, పార్టీ దేవరకొండ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, కేతావత్ రుప్లా నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, కేతావత్ హరిలాల్, రామావత్ తులిసీరామ్, వడత్య బాలు, పగిడిమర్రి నాగరాజు, పండు, అజయ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు



## పాలకవీడు మండల బిఆర్ఎస్ కార్యకర్తలు హుజుర్నగర్ ధర్నా కు తరలిరండి

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

### - కిష్ట పాటి అంజిరెడ్డి

**పాలకవీడు, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి ):**

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు 100 రోజుల్లో అమలు చేస్తాం అని చెప్పి మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 1000 రోజులైనా హామీలు నెరవేర్చలేదు, ఈ అసమర్థ ప్రభుత్వం చేస్తున్న మోసాలపై బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కె టి ఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి వర్యులు, ప్రస్తుత సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆదేశానుసారం, హుజూర్ నగర్ నియోజక వర్గ బిఆర్ ఎస్ పార్టీ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో 2 తారీకు నుండి 8 వ తారీకు వరకు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సమర భేరి కార్యక్రమంలో భాగంగా 02/09/2026 బుధవారం ఉదయం 10.00గంటలకు హుజూర్ నగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమంలో పాలకవీడు మండలం లోని అన్నీ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధికంగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు కిష్టా పాటి అంజిరెడ్డి పత్రికా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు పసుపులేటి సైదులు,కాటూరి సైదయ్య, రామారావు, నాగిరెడ్డి గుండె సర్పంచ్ మంద నాగయ్య, పెద్దారపు లక్ష్మినారాయణ, బొల్లాగాని రాజశేఖర్, వెంకట బిక్షం, హరియా, జానీ తదితరులు పాల్గొన్నారు.



## నిడమనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో సీజనల్ వ్యాధుల నివారణపై సమీక్ష

**నిడమనూరు, సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి):**

నిడమనూరు మండల కేంద్రంలో మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందుస్తు నివారణ చర్యలు చేపట్టాలని సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్ ఆదేశించారు. ఈ మేరకు నిడమనూరు ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు , పంచాయతీ కార్యదర్శితో ( సిబ్బందితో) కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

**-సమావేశంలోని ముఖ్య విషయాలు...**

-.ముందుస్తు జాగ్రత్తలు: వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులతో చర్చించారు..పారిశుధ్యం & ఫాగింగ్: వీధుల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని, నిలిచిన నీటిలో దోమల నివారణకు వెంటనే ఫాగింగ్ మరియు ఆయిల్ బాల్స్,దోమల మందు పిచికారీ చేయాలని ఆదేశించారు..ప్రజల్లో అవగాహన: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను చైతన్యపరచాలని, ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డాక్టర్లను, పంచాయతీ సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ ఫ్యాషన్ కాదు... ప్రాణ రక్షణ కవచం

### - ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్

**హాలియా,సెప్టెంబర్1(ప్రజా జ్యోతి)**

ద్విచక్ర వాహనదారులు వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కేవలం ప్రదర్శన కోసం కాదని,ప్రాణ రక్షణ కవచమని హాలియా ఎస్ఐ సాయిప్రశాంత్ స్పష్టం చేశారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కార్పెంటర్ యూనియన్ సంఘం అధ్యక్షుడు





కాతోజు ఎల్లయ్య చారి ఆధ్వర్యంలో మంగళవారం సంఘ సమావేశం ఏర్పాటు చేసినారు. ముఖ్యఅతిథిగా ఎస్ ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య చారి సోదరుడు కాతోజు పరిపూర్ణాచారి జ్ఞాపకార్థం 100 మంది ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయిప్రశాంత్ మాట్లాడుతూ నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలు కావడం వల్లే అత్యధికంగా మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, వేగము అజాగ్రత్త డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు సూచించారు. సమాజ హితం కోరి సేవా కార్యక్రమాన్ని చేపట్టిన ఎల్లయ్య చారిని,నిర్వాహకులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్,మాజీ మండల అధ్యక్షుడు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ సలహాదారులు మజహార్ మొయినుద్దీన్,నకిరేకంటి సైదులు,దేవస్థాన అధ్యక్షుడు చెన్నోజు మోహనా చారి, కొమ్మనబోయిన చంద్రశేఖర్, మెలోజు శ్రీనివాసచారి, సొనగంటి సాగర్ చారి,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరించాలి.. రెండో పీఆర్సీ ప్రకటించాలి

### - జి పి ఓ ల మండల అధ్యక్షుడు ముత్తయ్య

**పాలకీడు సెప్టెంబర్ 2(ప్రజా జ్యోతి):**



ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పాలకీడు మండల ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. పెండింగ్ డీఏలను విడుదల చేసి తెలంగాణ రెండో పీఆర్సీని ప్రకటించాలని కోరారు. పాలకీడు మండల తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ పరిపాలనాధికారి జిపిఓల మండల అధ్యక్షుడు ముత్తయ్య పాలకీడు మండల ఉద్యోగుల జేఏసీ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిపిఓల అధ్యక్షుడు ముత్తయ్య మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగి హక్కు అని,ముప్పై సంవత్సరాలకు పైగా ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగి వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఉద్యోగుల భవిష్యత్తును స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులతో ముడిపెట్టిన సీపీఎస్ విధానం ఉద్యోగుల జీవితాలను అనిశ్చితిలోకి నెట్టివేసిందని విమర్శించారు. "సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం" అనే నినాదంతో ఉద్యోగులంతా ఉద్యమబాట పట్టారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలకీడు మండల తాసిల్దార్ ఎస్.కె వాజిద్ అలీ, ఆర్ ఐ రవీందర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ సైదా, పాలకీడు మండల జిపిఓలు, జూనియర్ అసిస్టెంట్లు అటెండర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై దాడిని ఖండించిన కాంగ్రెస్ నాయకులు

## - దాడులకు ప్రతి దాడులు తప్పవని హెచ్చరిక

## - చిల్లర రాజకీయాలు మానుకోవాలని బీజేపీస్ట్రాంగ్ వార్నింగ్

## - మతతత్వ బీజేపీ పార్టీ పై పోలీసులకు ఫిర్యాదు

## - మోడీ అమిత్ శా ల దిష్టి బొమ్మలు దగ్ధం

**భువనగిరి సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లోని ఎమ్మెల్యే,క్యాంప్ కార్యాలయం పై దాడి చేయడాన్ని ఖండిస్తూ బీజేపీ మోడీ అమిత్ శా ల దిష్టి బొమ్మలు దగ్ధం అడ్డుకున్న పోలీసులు బీజేపీ కాంగ్రెస్ పరస్పర దాడులు పోలీస్ కంప్లెంట్ చేసిన







కాంగ్రెస్ నాయకులు పీడీ యాక్ట్ నమోదు చేయాలనీ డిమాండ్ మోడీ హటావో దేశ్ కు బచావో అనే నినాదాలు చేస్తూ రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపిన నాయకులు దాడిని ఖండించిన భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ తంగెళ్ళపల్లి శ్రీవాణి





రవికుమార్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్ యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మతతత్వ బీజేపీ పార్టీ భువనగిరి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై ఆయిల్ చల్లడం ఫర్నిచర్ ధ్వంసం చేయడం పూల కుండీలు పగల గొట్టడం తో పాటు అర్జీలు ఇవ్వడానికి వచ్చిన వివిధ మండలాల ప్రజలపై దాడులు చేయడం ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం సరి కాదని దమ్ము తీవ్రంగా హెచ్చరించారు.ధైర్యం ఉంటే ఉంటే నేరుగా కొట్లాడాలని దొంగ చాటుగా దాడులకు పాల్పడడం హేయమైన పిరికి పంద చర్య అని అన్నారు. బీజేపీ మత తత్వ పార్టీ లో రేపులు చేసినవారు రౌడీలు గుండాలు ఉన్నారని మోడీ అమిత్ శా లు వాళ్ళను కాపాడుతున్నారని ఇకపై అవన్నీ చెల్లవని ఘాటుగా విమర్శించారు..రాహుల్ గాంధీ ని చూస్తే బీజేపీ వాళ్లకు భయం కలుగుతుందని అందుకే ఇటువంటి నీచమైన రాజకీయాలకు దాడులకు పాల్పడుతున్నారని ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని దాడులకు ప్రతి దాడులు తప్పవని ఇటువంటి దాడులు మళ్ళీ పునరావృ తమైతే బీజేపీ కి పుట్టగతులు ఉండవని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో భువనగిరి పట్టణ మండల నాయకులు యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యూ ఐ అనుబంధ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్లలో ఒక్క తారు రోడ్డు వేసినా రాజీనామాకు సిద్ధం

# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సవాల్

**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :**

గత 15 సంవత్సరాలుగా దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన రమావత్ రవీంద్ర కుమార్ స్థానిక పి ఏ పల్లి మండల పరిధిలో కనీసం ఒక్క తారు రోడ్డు కూడా వేయలేదని, ఒకవేళ వేసినట్లు నిరూపిస్తే తాను ఇప్పుడే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రస్తుత దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. మంగళవారం నియోజకవర్గంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. మూడు విడతలుగా 15 ఏళ్ల పాటు సుదీర్ఘ



కాలం ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, నియోజకవర్గ పరిధిలోని పి ఏ పల్లి మండలంలో మౌలిక వసతుల కల్పనను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోని వారు, నేడు ప్రజా సమస్యలపై మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అభివృద్ధి శూన్యం ప్రజా సంక్షేమమే ధ్యేయం గత పాలకుల వైఫల్యాలను అధిగమించి, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తాం. అని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకుని దేవరకొండకు చేరుకున్న బిఆర్ఎస్ నాయకుడు వద్య రమేష్

## ఘనంగా సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**దేవరకొండ, సెప్టెంబర్ 01, (ప్రజా జ్యోతి) :**

దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు వద్య రమేష్ తన విదేశీ పర్యటనను ముగించుకుని విజయవంతంగా దేవరకొండకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు దేవరకొండలోని ఆయన నివాసంలో



వద్య రమేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్వదేశానికి తిరిగి వచ్చిన వద్య రమేష్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి, గౌరవ సూచికంగా మెమొంటోను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు భవిష్యత్తు కార్యాచరణపై నాయకులతో ఆయన పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాఘవ చారి, సరియ నాయక్, ప్రకాష్, నరసింహ, మహేష్, సత్యం గారు, నరేందర్, బీమా నాయక్, జాగ్రూ, బావోజీ, కోటేష్, రామ కృష్ణ, వెంకటేష్, బాలాజీ, విజయ్ భాస్కర్, నరేష్, జయంత్, అరుణ్, పీర్ మహమ్మద్, బసీద్, గోపాల్, ఫుల్ సింగ్ తదితర ముఖ్య నాయకులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎల్ ఎల్ బి పట్టా పొందిన మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడికి న్యాయ శాస్త్ర పుస్తకాలు అందజేసిన బిఆర్ఎస్ నాయకుడు వద్య రమేష్

**దేవరకొండ, సెప్టెంబర్ 01,(ప్రజా జ్యోతి) :**

మలి దశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 2000 సంవత్సరం నుండి క్రియాశీలకంగా పోరాడిన ఉద్యమకారుడు మూడవత్ మల్లేష్ నాయక్ ఇటీవల ఎల్.ఎల్.బి పట్టా పొందారు. న్యాయవాద వృత్తిని ప్రారంభించేందుకు తనకు సహాయం చేయాల్సిందిగా ఆయన కోరగా, బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వద్య రమేష్ తక్షణమే స్పందించారు. వద్య రమేష్ చొరవ తీసుకుని మల్లేష్ నాయక్ పేరును బార్ అసోసియేషన్‌లో నమోదు చేయించడంతో పాటు, ఆయన న్యాయ వృత్తికి అవసరమైన విలువైన న్యాయ శాస్త్ర పుస్తకాలను ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా వద్య రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు. చట్టంపై పట్టు సాధించి, సమాజంలో వెనుకబడిన, పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని, వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలవాలని మల్లేష్ నాయక్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ నాయక్, కాట్రావత్ తండా సర్పంచ్ హరిలాల్, లక్ష్మణ్ నాయక్, పాండు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# పత్తిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన

**చింతలపాలెం, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి) :**



పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించేందుకు చింతలపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ, ఆత్మ (ఏటీఎంఏ ,హుజూర్‌నగర్) ఆధ్వర్యంలో రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు కిరణ్‌కుమార్, నరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంట ఉత్పత్తి శాస్త్రవేత్త కిరణ్‌కుమార్ పత్తిలో గులాబీ రంగు పురుగు (పింక్ బోల్‌వార్మ్), తెల్లదోమ, పచ్చదోమ నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాస్త్రవేత్త నరేష్ మాట్లాడుతూ మిరప పంటలో సమగ్ర పురుగులు, తెగుళ్ల యాజమాన్యంపై వివరించారు. రైతులు పురుగు మందులను విచక్షణారహితంగా వినియోగించకుండా, పొలాన్ని పరిశీలించిన అనంతరం ఏఈఎస్ఏ (ఆగ్రో ఎకో సిస్టం అనాలసిస్) పద్ధతిలో అవసరమైనప్పుడు మాత్రమే పిచికారీ చేయాలని సూచించారు. ఎకరాకు ఐదు చొప్పున లింగాకర్షక బుట్టలు (ఫెరోమోన్ ట్రాప్స్) ఏర్పాటు చేసుకోవాలని, ఎనిమిది రెక్కల పురుగులు కనిపించినప్పుడు మాత్రమే పురుగు మందులు పిచికారీ చేయాలని తెలిపారు. పత్తిలో వేపనూనె, పసుపు జిగురు అట్టలు, వేపపిండి వినియోగంతో పురుగులను నియంత్రించవచ్చని క్షేత్ర ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో 25 మంది రైతులకు శిక్షణ అందిస్తున్నట్లు ఏటీఎంఏ ఏటీఎం రమ్య తెలిపారు. మండల వ్యవసాయ అధికారి శశాంక్, విస్తరణ అధికారులు భవన్, దుర్గాభవాని, ఏటీఎంఏ ఏటీఎం రమ్య, ప్రాజెక్ట్ విద్యార్థులు, 25 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ లో పార్టీ కార్యాలయం పై దాడికి బిజెపి నాయకుల నిరసన,

### - నల్లగొండ వెళ్లకుండా నాయకులను అడ్డుకున్న పోలీసులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):**

నల్లగొండలోని బిజెపి పార్టీ కార్యాలయం పై, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకుల దాడిని నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో బిజెపి అధ్యక్షుడు మంటగిరి ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ దాడిని నిరసిస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నాగం వర్షిత్ రెడ్డి ని పరామర్శిం చేందుకు నల్లగొండ వెళ్తున్న బిజెపి నాయకులను అడ్డుకొన్న పోలీసులు వారిని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ సాదినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికారంతో కాంగ్రెస్ దౌర్జన్యానికి దిగుతుందన్నారు. ప్రశ్నించే వారిని అక్రమంగా నిర్బంధిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ వైఖరికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతార న్నారు. ఆయన వెంట పురుషోత్తం రెడ్డి, ఎడ్ల రమేష్, కొండేటి సరిత, చిల్లంచర్ల అభి, కౌన్సిలర్ వెలుగు ఇందిరా నాగరాజ్, జానకిరామ్ రెడ్డి, బంటు యాదగిరి, బొట్టు సోములు, మునగాల శివ తదితరులు ఉన్నారు.






# సైన్స్ డ్రామాలో కరివిరాల మోడల్ స్కూల్ సత్తా

## - జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి..

## 'అమృతఏఐఅమాయకత్వం' నాటికకు విశేష స్పందన

**నడిగూడెం, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)**




జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీల్లో తెలంగాణ ఆదర్శ పాఠశాల (టీఎస్ మోడల్ స్కూల్) కరివిరాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గైడ్ టీచర్ ఇమ్రానా బేగం మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రదర్శించిన 'అమృతఏఐఅమాయకత్వం' అనే సైన్స్ నాటిక న్యాయనిర్ణేతలు, వీక్షకులను విశేషంగా ఆకట్టుకుని జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని సొంతం చేసుకుంది. ప్రస్తుత సమాజంలో వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ వినియోగం, మానవ జీవితంపై దాని ప్రభావం, సాంకేతికతపై సరైన అవగాహన లేకపోతే ఎదురయ్యే సవాళ్లు, అమాయకత్వం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులు తమ అద్భుత నటనతో కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రాన్ని సమకాలీన సామాజిక అంశాలతో మేళవించి సందేశాత్మకంగా రూపొందించిన ఈ నాటిక పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ నాటికలో విద్యార్థులు చందన, త్రివేణి, భవిత, భార్గవి, బ్యూలా, త్రిష, అవంతిక, దివ్య, కీర్తన, మైత్రి, ఉషశ్విని, హాసిని అత్యుత్తమ అభినయాన్ని కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను, వారికి సమర్థవంతంగా మార్గనిర్దేశం చేసిన గైడ్ టీచర్ ఇమ్రానా బేగంను పాఠశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని వెలికితీయడంలో సైన్స్ డ్రామా ఫెస్టివల్స్ ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి పాఠశాలకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంతో పాఠశాలలో హర్షం వ్యక్తమవగా, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు విజేతలకు అభినందనలు తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి ఎల్. దేవరాజు కూడా విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పకుంటే కేటీఆర్ ను అడ్డుకుంటాం...!

## - కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేక, ప్రజలను మభ్య పెట్టేందుకు నిరసన అంటూ డ్రామాలు

## - నియోజకవర్గంలో అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాలు

## - బగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):**



ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పకుండా మిర్యాలగూడలో కాలు మోపితే, కచ్చితంగా అడ్డుకుంటామని మిర్యాలగూడ కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమన్నాయి. మూడేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్చుకోలేక, ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టేందుకు నిరసన అంటూ కొత్త డ్రామాకు బిఆర్ఎస్ పార్టీ తెర లేపుతుంద న్నారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్. తొమ్మిదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో దోచుకుతిన్న గత బి ఆర్ ఎస్ నాయకులు, కాగితాలలో తప్ప ప్రజాక్షేత్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ బిక్ష తో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా గెలిచిన భాస్కరరావు తన అధికార దాహంతో బిఆర్ఎస్ ప్రభుత్వం లో చేరి నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండానే వేలకోట్లు స్వాహా చేశారని, రాష్ట్రంలోనే అత్యంత అవినీతి ఎమ్మెల్యేగా భాస్కరరావు పేరు గడించారని స్కైలాబ్ నాయక్ దుయ్యబట్టారు. డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను, ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది అన్నారు. 72 వేల ఉద్యోగాలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధి నిరూపించు కుందన్నారు. మిర్యాలగూడ మండల పార్టీ అధ్యక్షుడు గుండు నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేం దుకు నిరసన అంటూ మిర్యాలగూడలో కల్లోలం లేపేందుకు వస్తున్న కేటీఆర్ ను అడ్డుకుంటామన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్ మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు ప్రాంతంలో పదేళ్లపాటు లిఫ్టులను పూర్తి చేయకుండా మాయమాటలతో రైతులను దగా చేసిన ఎమ్మెల్యే భాస్కరరావుకు, మంత్రి జగదీశ్వర్ రెడ్డికి మిర్యాలగూడ నియోజకవర్గంలో అడుగుపెట్టె అర్హత లేదన్నారు. దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సాయి మాట్లాడుతూ నియోజకవర్గంలో బి ఆర్ఎస్ హయాంలో, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం అంటూ బి ఆర్ ఎస్ నాయకులకు సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు హైదరాబాదులో ఉంటూ, ఆయన కుమారుడు పూణేలో ఉంటూ అమాసకి, పున్నానికి వచ్చి నియోజకవర్గ ప్రజలను మాయమాటలతో మభ్య పెట్టాలని చూస్తే సహించేదిలేదన్నారు. పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా గతంలో పనిచేసిన కేటీఆర్ మిర్యాలగూడ మున్సిపాలిటీకి ఎలాంటి నిధులు కేటాయించలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని మిర్యాలగూడకు వస్తారని ప్రశ్నించారు. మిర్యాలగూడ ప్రజలకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాసి మిర్యాలగూడలో అడుగు పెట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగు నాయక్,రవీందర్ రెడ్డి, పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తుకు దూరంగా ఉంటేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

## - గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావొద్దు..

## ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి.





**నడిగూడెం, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి:**

గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉంటూ విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని నడిగూడెం కేవీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి. విజయ్ నాయక్ అన్నారు. మంగళవారం కళాశాల ఆవరణలో బ్రహ్మకుమారి సంస్థ, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్త్ భారత్' అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు నాశనమయ్యే ప్రమాదం ఉందన్నారు. సమాజంలో విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు చుక్క వీరయ్య, రాము విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో జాతీయ సేవా పథకం యూనిట్ అధికారులు కర్నాటి శ్రీధర్, గుండు నాగరాజు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ తేరాల ఉపేందర్, అధ్యాపకులు, బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు రవీందర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

**చింతలపాలెం, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి) :**



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధిర సత్యనారాయణ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ నేడు హుజూర్‌నగర్‌లో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి నిరసన ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. చింతలపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతు బీమా వంటి పథకాల అమలులో ప్రభుత్వ వైఖరితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా మహిళలు, రైతులు ప్రభుత్వ తీరుపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నేడు అనగా సెప్టెంబర్ 2న హుజూర్‌నగర్‌లో జరిగే నిరసన ధర్నాకు మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు మొర్రాల వెంకటరెడ్డి, పోల్నెడి శ్రీనివాసరావు, మేడిశెట్టి నరసింహారావు, షేక్ మైబెల్లి, షేక్ సైదా, నరసింహారెడ్డి, అమ్రు, జాలాది నాగరాజు, కొమ్ము సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**తుంగతుర్తి, సెప్టెంబర్ 1,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల నందు 2026–2027 విద్యా సంవత్సరానికి గాను 5, 6, 7, 8వ తరగతుల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 3న సాయంత్రం నాలుగు గంటల వరకు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో దరఖాస్తులను పాఠశాలలో నేరుగా అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# అవగాహనతో పీసీఓఎస్‌పై విజయం సాధ్యం

## - పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ. శ్రీవాణి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

మండలం దేశముఖి గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ నివాస సాయుధ బలగాల ప్రిపరేటరీ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ పీసీఓఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. "టుగెదర్ ఫర్ అవేర్‌నెస్, స్ట్రాంగర్ ఫర్ టుమారో" అనే ఇతివృత్తంతో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత మాట్లాడుతూ పీసీఓఎస్‌పై ఉన్న అపోహలను తొలగించి, మహిళల్లో సరైన ఆరోగ్య అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు పిసిఓడి, పిసిఓఎస్ మధ్య తేడాలు, కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలపై పోస్టర్లను ప్రదర్శించడంతో పాటు అవగాహన నాటికను ప్రదర్శించారు. ముఖ్య అతిథిగా హాజరైన పోచంపల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎ. శ్రీవాణి ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కరుణ కుమారి జడ్డు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. అరుణ, డాక్టర్ సందీప్, నర్సింగ్ ఆఫీసర్ బి. జ్యోతి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పై బీజేపీ మతతత్వ పార్టీ దాడిని ఖండించిన రాష్ట్ర ఓబీసీ కో ఆర్డినేటర్ బెండ శ్రీకాంత్

**భువనగిరి,సెప్టెంబర్ 1(ప్రజాజ్యోతి)**



భువనగిరి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ పై బిజెపి గుండాలు దాడి చేయడం బిజెపి నాయకత్వ పిరికిపంద చర్య తెలంగాణ రాష్ట్రంలో బిజెపి మనుగడ కరువైనందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక అందులో భాగంగా భువనగిరి నియోజకవర్గంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేక ప్రజా ఆదరణను చూసి జీర్ణించుకోలేక ముఖ్యంగా,40 సంవత్సరాల తర్వాత భువనగిరి నియోజకవర్గం పై కాంగ్రెస్ జెండా ఎగురవేసి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ పక్షాన అనేక సంక్షేమ పథకాలను ముందుకు సాగుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్ ను పగులగొట్టి కార్యాల సిబ్బందిపై దాడి చేయడం మతతత్వ బిజెపి నాయకత్వ పిరికిపందుల చర్య.రానున్న రోజుల్లో వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని బిజెపి గుండాలకు తగిన గుణపాఠం చేస్తారని హెచ్చరించారు..

# ఉత్సాహంగా ఆర్యవైశ్య వనభోజనాలు

## - నూతన మండల పట్టణ కార్యవర్గం ఎంపిక

**హాలియా,సెప్టెంబర్1(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణ అనుముల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళలు కోలాటాలు చిన్నారులు ఆటపాటలు యువకుల కేరింతలతో కోలాహలంగా మారింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షుడు తేలు కుంట్ల చంద్రశేఖర్ లు హాజరై నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు.అనుముల మండలం ఆర్యవైశ్య నూతన అధ్యక్షుడిగా పోల సైదులు ప్రధాన కార్యదర్శి కొండూరు గణేష్,కోశాధికారి కట్ట మనోహర్,పట్టణ అధ్యక్షుడుగా మంచుకొండ ప్రభాకర్,కార్యదర్శి మంచుకొండ శ్రీను, కోశాధికారి అకి నాగరాజులు పదవి బాధ్యతలు చేపట్టారు.అలాగే మండల యువజన సంఘం అధ్యక్షుడుగా బచ్చు వెంకన్న, కార్యదర్శి సముద్రాల అరవింద్ కోశాధికారి తేలప్రోలు ఉదయ్ కుమార్,పట్టణ యువజన సంఘం అధ్యక్షుడుగా బచ్చు సతీష్,కార్యదర్శి గందె మహేష్ కోశాధికారి ఊర వినోద్ లు పదవి బాధ్యతలు స్వీకరించారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్,కోశాధికారి జైని నాలా వెంకటేశ్వర్లు,తేలు కుంట్ల జానయ్య,మహిళా అధ్యక్షురాలు నాంపల్లి భాగ్యలక్ష్మి,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణ సాగర్,ఎడవల్లి చిట్టిప్రోలు యాదగిరి,వీరమల్ల కృష్ణయ్య, పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా,తదితరులు పాల్గొన్నారు.



# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం!

## - వంద రోజుల్లో హామీల అమలు అన్న మాట ఏమైంది?

## సెప్టెంబర్ 2న కోదాడ ధర్నాకు

## - బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి: పల్లా నర్సిరెడ్డి.



**నడిగూడెం, సెప్టెంబర్ 1 ,ప్రజా జ్యోతి:**

2023 శాసనసభ ఎన్నికల సమయంలో వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి విమర్శించారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2న కోదాడలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నడిగూడెం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వ వైఫల్యాలపై నిర్వహించే పోరాటంలో భాగస్వాములు కావాలని పల్లా నర్సిరెడ్డి కోరారుఈ సమావేశంలో మండల సమన్వయ సమితి సభ్యులు అనంతుల ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీను, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే జలీల్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు మేకల వీరబాబు, నాయకులు వల్లెపు శ్రీను, తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 5న నకిరేకల్‌కు సీఎం రేవంత్ రెడ్డి

## - పలు అభివృద్ధి, సంక్షేమ భవనాలకు శంకుస్థాపనలు.. భారీ బహిరంగ సభ





**నకిరేకల్: సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 5న నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతో పాటు భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో సభా ఏర్పాట్లను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గత ప్రభుత్వ విధ్వంసపు పునాదులపై వికాసపు సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభకు సుమారు లక్ష మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే విమర్శలు చేశారు. ప్రతిపక్షాలు సీఎం రేవంత్ రెడ్డిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ క్రమంగా కనుమరుగవుతోందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పాలన కొనసాగిస్తున్నారని వేముల వీరేశం తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. నకిరేకల్‌లో వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్, పట్టణ సెంట్రల్ లైటింగ్‌తో పాటు తహసీల్దార్, ఎంపీడీవో, ఇరిగేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాల భవనాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు.

# పదోన్నతితో బదిలీ పై వెళ్తున్న న్యాయమూర్తి పవన్ కుమార్ కు ఘన సన్మానం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):**

స్థానిక మిర్యాలగూడ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహించిన పి.పవన్ కుమార్ కు సీనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి లభించి, రంగారెడ్డి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా నియామకం కావడంతో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న 5వ, అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కె.వి. చంద్రశేఖర రావు మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా పదోన్నతిపై నియమితులైన పి. పవన్ కుమార్‌ను అభినందించారు. ప్రజలకు చట్టాలను మరింత చేరువ చేయడం,న్యాయ సహాయం అందించడం వంటి గురుతర బాధ్యతలను ఆయన సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడలో కేసుల పరిష్కారంలో జడ్జి పవన్ కుమార్ చూపిన శ్రద్ధ,చొరవ అభినంద నీయమన్నారు.ఆయనకు పదోన్నతి లభించడం సంతోషకరమని,భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించి, తిరిగి పదోన్నతిపై మిర్యాలగూడకు రావాలనిఆకాంక్షించారు. సీనియర్ సివిల్ జడ్జి ఎం.అర్జున్ మాట్లాడుతూ పవన్ కుమార్ చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని,పట్టుదలతో ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని,వారి పట్టుదల జూనియర్లకు మార్గదర్శకమని పేర్కొన్నారు.ఆయనకు పదోన్నతి లభించడం సంతోషకరమని, భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.1వ, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.లావణ్య రాణి మాట్లాడుతూ కొత్తగా జూనియర్ న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించిన వారికి పి. పవన్ కుమార్ అందించిన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగకరంగా ఉండేదని, ఆయనతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని తెలిపారు.2వ,అదనపు జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ తేజ్ మాట్లాడు తూ,పవన్ కుమార్ తనకు చాలా కాలంగా పరిచయమున్న వ్యక్తి అని,



చట్టాలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించే సమర్థుడని అన్నారు. గతంలో ఆయన తమకు శిక్షణ కూడా అందించారని గుర్తుచేశారు. ఆయనతో ఉన్న సాన్నిహిత్యం సంతోషదాయకమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.సీనియర్ న్యాయవాది లింగంపల్లి అంజయ్య మాట్లాడుతూ,పవన్ కుమార్ మృదుస్వభావి, చాకచక్యంతో వ్యవహరించే వ్యక్తి అని, ఆయనకు పదోన్నతి లభించడం అభినందనీయమని అన్నారు.అనంతరం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ తరఫున శాలువా, మెమెంటోతో పవన్ కుమార్‌ను ఘనంగా సన్మానించి, ఆయన భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు ఇసరం కర్ణాకర్, సంయుక్త కార్యదర్శి రాయారపు భాస్కర్, కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, మహిళా ప్రతినిధి బి. జ్యోతి, న్యాయవాదులు కందిమళ్ళ వెంకట్ రెడ్డి, పెండ్యాల నరసింహారావు, బొంగర్ల నాగరాజు, కేంద్ర ప్రభుత్వ న్యాయవాదులు మట్టయ్య దుపాటి, గూడూరు శ్రీనివాసులు, జిల్లా కోర్టు పీపీ రఘురామారావు, ఏజీపీ గోదాల వెంకట్ రెడ్డి, కోడిద సత్యనారాయణ, మిట్టపల్లి శ్రీధర్, ఏచూరి శ్రీనివాస్, కంభం శ్రీనివాస్ రెడ్డి, నేతి సత్యనారాయణ, తదితరులుపాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా కు చెక్ పెట్టిన పోలీసులు ..!

## - వాహనం తో సహా 18 క్వింటాళ్ల బియ్యం స్వాదీనం

## - ముగ్గురిపై కేసు నమోదు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):**

భిన్ని రైస్ మిల్ ను అడ్డగా చేసుకుని అక్రమంగా సాగుతున్న పిడిఎస్ బియ్యం దందా కు మంగళవారం రూరల్ పోలీసులు అడ్డుకట్ట వేశారు. మిల్లు పై దాడి చేసి వాహనం తో సహా 18 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ,కేశవ నగర్ ఆవాస గ్రామంలో శ్రీ మారుతి ట్రేడర్స్,శ్రీరామ బిన్నీ రైస్ మిల్ వద్ద అక్రమంగా పిడిఎస్ బియ్యం దందా కొనసాగుతుందన్న సమాచారంతో సిబ్బందితో దాడి చేయగా వాహనంతో సహా పిడిఎస్ బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు కుంచకూరి వెంకటేశ్వర్లు ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని చుట్టుపక్కల గ్రామాలలో లబ్ధిదారు నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, తన రైస్ మిల్లులకు తరలించి,పాలిష్ చేసి, ఇతర బస్తాలలో నింపుతూ ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమార్జన చేస్తున్నాడని, ఈ దందాలో గుమస్తాగా పనిచేస్తున్న మేళ్లచెరువు వెంకటరమణ, డ్రైవర్ షేక్ మదార్ లు అతనికి సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.






# తీవ్రంగా గాయపడిన మహిళా స్వీపర్ కు న్యాయం చేయాలంటూ...!

## మిషన్ భగీరథ ప్లాంట్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి):**

మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలోని భగీరథ తాగునీటి శుద్ధి ప్లాంట్‌లో పనిచేస్తున్న అలగడప గ్రామానికి చెందిన స్వీపర్ వనంఅచ్చమ్మ (54)కు న్యాయం చేయాలంటూ మంగళవారం ప్లాంట్ ఎదుట కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. జులై 21 న అచ్చమ్మ ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడింది. గత ఎనమిదిసంవత్సరాలుగా ప్లాంట్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న ఆమె ప్లాంట్‌లోని రైలింగ్ ఊడిపోవడంతో మొదటి అంతస్తు నుంచి కిందపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ప్రమాదం లో ఆమె వెన్నుపూసకు బలమైన గాయం కావడంతో డాక్టర్ సర్జరీ అనంతరం ఆమె నడవలేదు అని తెలిపారని దీంతో ఆమె మంచానికే పరిమితమై చికిత్స పొందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు . రోజువారీ పనులు చేసుకోలేని పరిస్థితి ఏర్పడటంతో కుటుంబంపై ఆర్థిక భారం పెరిగిందని వారు అన్నారు . మందులు, వైద్యం, పోషణకు ఖర్చులు భరించడం కష్టంగా మారిందని తెలిపారు.ప్లాంట్‌లో భద్రతా లోపాల కారణంగానే ప్రమాదం జరిగిందని ఆరోపించిన కుటుంబ సభ్యులు.. బాధిత మహిళకు న్యాయం చేయడంతో పాటు వైద్య ఖర్చులు, తగిన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. సంబంధిత అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

## - 70 శాతం అభ్యాసన సామర్థ్యమే లక్ష్యం

## - డిజిటల్ లెర్నింగ్‌పై ప్రత్యేక దృష్టి 15 రోజుల్లో హరిత వనాలు

## - ప్రతి మండలంలోని 10 ఉత్తమ,10 వెనుకబడిన పాఠశాలలపై ప్రత్యేక పర్యవేక్షణ

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**సూర్యాపేట కలెక్టరేట్ సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ప్రతి విద్యార్థి కనీసం 70 శాతం అభ్యాసన సామర్థ్యాలను సాధించేలా పాఠశాలల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థుల హాజరు శాతం పెంపు, అభ్యాసన సామర్థ్యాల మెరుగుదల, డిజిటల్ విద్య, పాఠశాలల పర్యవేక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్),లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ బేస్‌లైన్ ఫలితాలను పాఠశాలల వారీగా విశ్లేషించి,మిడ్‌లైన్ పరీక్షల నాటికి ప్రతి విద్యార్థి కనీసం 70 శాతం అభ్యాసన సామర్థ్యాలను సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.లెర్నింగ్ అవుట్‌కమ్స్ సాధించలేని విద్యార్థులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

### వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి విద్యార్థి విద్యా పురోగతిని ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.బోధనా పద్ధతులను మెరుగుపరచడంతోపాటు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల పెంపునకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

### పాఠశాలల తనిఖీల వివరాలు యాప్‌లో నమోదు

మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలలను తనిఖీ చేసిన సమయంలో 'అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్'లో పరిశీలనలు, సూచనలను తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆ వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.ప్రతి మండలంలో అత్యల్ప ఫలితాలు సాధిస్తున్న 10 పాఠశాలల వివరాలను తనకు అందజేస్తే,వాటిని తానే స్వయంగా సందర్శించి పర్యవేక్షిస్తానని తెలిపారు.అదే సమయంలో ఉత్తమ బోధనా పద్ధతులతో మంచి ఫలితాలు సాధిస్తున్న ప్రతి మండలం నుంచి 10 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను గుర్తించి జిల్లా స్థాయిలో సన్మానిస్తామని ప్రకటించారు.

### 90 శాతం ఫేషియల్ అటెండెన్స్ లక్ష్యం

పాఠశాలల్లో విద్యార్థులు,ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు 90 శాతానికి తగ్గకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.పాఠశాల స్థాయిలో ఎదురయ్యే సమస్యలను నేరుగా collectorsuryapet@gmail.coఎకు పంపవచ్చని తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

### డిజిటల్ విద్యకు ప్రాధాన్యం

విద్యార్థుల్లో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించేందుకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, డిజిటల్ లెర్నింగ్ ఈ-బుక్ వంటి ఆన్‌లైన్ వేదికల్లో విద్యార్థులు 100 శాతం నమోదు అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ వేదికలను వినియోగించుకోవడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు.

### 15 రోజుల్లో ప్రతి పాఠశాలలో హరిత వనం

'స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ' కార్యక్రమంలో భాగంగా రానున్న 15 రోజుల్లో ప్రతి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉసిరి, కరివేపాకు, మునగ, మారేడు వంటి పోషక విలువలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దాలని సూచించారు.



అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.



### ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఈ నెల 15 వరకు అవకాశం

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ తదితర విద్యా కోర్సులు పూర్తి చేయాలనుకునే అభ్యర్థులకు ప్రవేశాల గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాలతో క్రమబద్ధమైన విద్యకు దూరమైన విద్యార్థులు, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### 44 వసతి గృహాల్లో ఇన్‌సినరేటర్లు

జిల్లాలోని 44 కేజీబీవీలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ హాస్టళ్లలో ఎంబీఎల్ నిధులతో మంజూరైన ఇన్‌సినరేటర్లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. బాలికల పరిశుభ్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శానిటరీ నాప్‌కిన్లను పర్యావరణానికి హాని కలగకుండా సురక్షితంగా డిస్పోజ్ చేసేందుకు ఈ యంత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను పూర్తి చేసి, వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి అశోక్, వివిధ విభాగాల సెక్టోరల్ అధికారులు, డీఆర్డీఏ అధికారి సన్యాసయ్య, ట్రైనీ కలెక్టర్లు రవితేజ, అనుష, ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర కోఆర్డినేటర్ అభిషేక్ శ్రావణ్ కుమార్, హరికృష్ణ, పూలన్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల బాధితులకు పోలీసుల అండ

## - తక్షణ సహాయం.. పోగొట్టుకున్న నగదు రికవరీనే లక్ష్యం

## - సైబర్ వారియర్స్‌కు ప్రత్యేక శిక్షణ

## - 'డిజిటల్ అరెస్ట్' అంటూ ఏదీ ఉండదు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ







**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి):**

సైబర్ మోసాల బారినపడిన బాధితులకు తక్షణ సహాయం అందించి, వారు పోగొట్టుకున్న నగదును వీలైనంత త్వరగా రికవరీ చేసి బాధితులకు అందించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న సైబర్ వారియర్ సిబ్బందికి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల నియంత్రణ, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, నగదు రికవరీ తదితర అంశాలపై సైబర్ వారియర్స్‌కు ఎస్పీ దిశానిర్దేశం చేశారు. సైబర్ మోసాలకు గురైన బాధితులు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి, కేసు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. నిందితులు, బాధితుల బ్యాంకు ఖాతాల వివరాలను నమోదు చేయడంతోపాటు సంబంధిత లింక్‌లను గుర్తించి, నగదు రికవరీకి అవసరమైన చర్యలను సత్వరం చేపట్టాలని ఆదేశించారు.

### బ్యాంకులు, కోర్టులతో సమన్వయం

సైబర్ మోసాల కేసుల్లో బ్యాంకు అధికారులు, న్యాయస్థానాల అధికారులతో సమన్వయంతో పనిచేసి, అవసరమైన ఉత్తర్వులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయం పరిధిలోని సైబర్ సెక్యూరిటీ వింగ్ సైబర్ మోసాల నియంత్రణ, నగదు రిఫండ్ ప్రక్రియపై ప్రత్యేకంగా పనిచేస్తోందని తెలిపారు.

### ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో మోసాలు

తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో భారీ లాభాలు వస్తాయని చెప్పే ఆన్‌లైన్ పెట్టుబడి పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వెబ్‌సైట్లు, యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దన్నారు. ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆకర్షించి వారి నగదును దోచుకుంటున్నారని తెలిపారు. ప్రజలు అత్యాశకు లోనై గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు, యాప్‌లు, పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని సూచించారు. ఆన్‌లైన్ పెట్టుబడి గేమ్స్‌కు దూరంగా ఉండాలని, రక్షణ లేని మార్గాల్లో డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని హెచ్చరించారు.

### 'డిజిటల్ అరెస్ట్' ఉండదు

'డిజిటల్ అరెస్ట్' పేరుతో ఎవరైనా ఫోన్ చేసి బెదిరిస్తే నమ్మవద్దని ఎస్పీ స్పష్టం చేశారు. చట్టంలో 'డిజిటల్ అరెస్ట్' అనే విధానం లేదని ప్రజలు గుర్తించాలన్నారు. పోలీసులు, బ్యాంకు అధికారులు, ఇతర ప్రభుత్వ సంస్థల పేర్లతో ఎవరైనా ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు, ఓటీపీ, పిన్, బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు.

### క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన

సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఎస్పీ తెలిపారు. సైబర్ వారియర్స్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఆదేశించారు. అత్యాశ, భయం, నిర్లక్ష్యం వంటి అంశాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్న తీరుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

### అక్రమ ఆన్‌లైన్ కార్యకలాపాలపై కఠిన చర్యలు

అక్రమ ఆన్‌లైన్ వ్యాపారాలు, సైబర్ మోసాలకు పాల్పడుతున్న వారిపై 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' ద్వారా కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారు చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సైబర్ వారియర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన




**మిర్యాలగూడ,సెప్టెంబర్ 01,(ప్రజాజ్యోతి) :**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగామంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో  నల్లబ్యాడ్జీలతో ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, సూపరింటెండెంట్ పి.కర్ణాకర్ రావు, కార్యాలయ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసేంతవరకు పోరాటం చేస్తామన్నారు. సిపిఎస్ వద్దు, ఓపిఎస్ ముద్దని నినాదాలు చేశారు. విడతలవారీగా శాంతియుతంగా ఆందోళన దశలవారీగా సిపిఎస్ రద్దు అయ్యేంతవరకు చేస్తామన్నారు. అదేవిధంగా త్రిపురారం మండలంచెన్నాయిపాలెం జడ్పి హైస్కూల్ లో ఎంఈఓ ఆర్. రవినాయక్, బంజారా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు మాలోతు దశరదనాయక్, ఉపాధ్యాయులు సైదయ్య, శ్రీనివాస్ లక్ష్మి, నీలిమ, విజయలక్ష్మిలు సిపిఎస్ రద్దు కోరుతూ నిరసన చేశారు.